నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 07, నవంబర్ 2024 పేజీలు - 8

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము తనిఖీ చేసిన కలెక్టర్



***ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో***

సమగ్ర ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాం వద్ద ఏర్పాటుచేసిన సెక్యూరిటీని, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు విజయ్, కృష్ణమూర్తి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

## నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



***ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో***

సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని బిటిఎస్ కాలనీలో ఆమె తనిఖీ చేశారు. మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని, అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని పునరుద్ఘాటించారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, మిగతా 2లో

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం- శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి కరపత్రాలు, ఆహ్వాన పత్రిక గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు అనంతరం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందచేసి శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడమైనదని దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చక, సిబ్బంది, గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు కొమరెడ్డి నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు పాటించాలి



***ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో***

సైబర్ జాగరుకత దివాస్ కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని సీనియర్ సిటిజెన్, రిటైర్ ఉద్యోగులకు డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ ఇంపర్సనేషన్ వంటి సైబర్ నేరాలపై అవగాహణ కల్పించిన సైబర్ క్రైమ్ డియస్పి లక్ష్మి నారాయణ. ఈ సైబర్ నేరాలు మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీనీ ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ అనేక అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగురుకత దివాస్ పేరుతో మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు "జాగరూక్ సీనియర్ సిటిజెన్" కార్యక్రమం పేరుతో సైబర్ క్రైమ్ డియస్పి లక్ష్మీనారాయణ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డియస్పి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అని, మిగతా 2లో

# ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ చేయాలి

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

***ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో***

కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం ఆయన నకిరేకల్ మండలం తాటికల్, చీమల గడ్డ, కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కొనుగోలు కేంద్రాలలో తేమ శాతాన్ని, సౌకర్యాలను ఆయన పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం, కొనుగోలు చేసిన ధాన్యం, ట్యాబ్ ఎంట్రీ, చెల్లింపుల వివరాలను, అదేవిధంగా ధాన్యం తేమ, లారీలు, హమాలీ తదితర వివరాలన్నింటినీ కేంద్ర నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. 17 శాతం తేమతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కాగా తాటికల్ కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు 149 మంది రైతులు ధాన్యం తీసుకురాగా, 105 మంది రైతుల ధాన్యాన్ని తూకం చేయగా, 33 మంది రైతుల ధాన్యం



వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశామని, ఇక్కడ 17 లారీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇనుపాముల ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు 135 మంది రైతులు ధాన్యం తీసుకురాగా, 56 మంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు, 25 మంది రైతుల ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసినట్లు తెలిపారు. ధాన్యం అమ్మిన 8 మంది రైతులకు డబ్బులను చెల్లింపులు చేయడం జరిగిందని, ఈ కేంద్రంలో 12 లారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చీమల గడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రంలో 201 మంది రైతులు ధాన్యం తీసుకురాగా, 126 మంది రైతుల ధాన్యాన్ని తూకం వేయడం జరిగిందని, 73 మంది ధాన్యం అమ్మిన రైతుల మిగతా 2లో

## ఉచిత మెగా పశువైద్య శిబిరం



గుండాల మండలంలో తుర్కల షాపురం గ్రామంలో పశుసంవర్ధకశాఖ, పశుగణా బివృద్ధి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో 332 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు, 75 పశువులకి చుడి పరీక్షలు నిర్వహించి మందులని అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా యాకుబ్ గోపాలమిత్ర సూపర్ వైజర్ భానుచందర్ మదర్ డైరీ సూపర్ వైజర్ జక్కుల శ్రీను చైర్మన్ శీల రమేష్ నాయకులు కోర్న నరేష్ ఇమ్మడి దశరథ, మల్లేష్, నారాయణ, అనిల్ వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ గోపాలమిత్రలు గోవింద్, కృష్ణ, శేఖర్, శ్రీను, నరేశ్, సోమశేఖర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అంతేకాక ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్, ఆకస్మికతనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

## ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వివరాలను టాబ్‌లో నమోదు చేశామని, 21 మంది రైతులకు చెల్లింపులు సైతం చేయడం జరిగిందని, ఈ కేంద్రంలో 28 లారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

సైబర్ నేరాలకు అనేక మంది గురి అవుతున్నరు. సైబర్ నేరగాళ్లు మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ప్రభుత్వ స్కీమ్స్, నఖిలి కరెంట్ బిల్, ఆన్లైన్‌లో కొరియర్, లోన్ యాప్, వివిధ రకాల ఏపికె ఫైల్స్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను సైబర్ బాధితులుగా చేస్తున్నారన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో గుర్తు తెలియని, కొత్త ఫోన్ నెంబర్ ల నుండి పరిచిత వ్యక్తి వీడియో కాల్ చేసి, వీడియో రికార్డు చేసి బెదిరించడం, పోలీసు అధికారులం, కస్టమ్స్ అధికారులం అని కాల్స్ వస్తే భయదపడవద్దని, ఏ పోలీసు అధికారి వీడియో కాల్ చేయరని గుర్తించాలన్నారు. సోషల్ మీడియాలో ఏదైనా కొత్త లింక్ ఓపెన్ చేసే ముందు ఒకటికి, రెండు సార్లు చెక్ చేసుకోవాలని, కొరియర్, పార్సిల్ పేరుతో వచ్చిన కాల్స్‌కు ఓటిపి చెప్పారాదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు సైబర్ నేరగాళ్లు మారువేషంలో పొంచి ఉంటారని గుర్తించాలన్నారు. సైబర్ మోసాల నుండి తప్పించుకోవడానికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930కి కాల్ చేసి గాని, ఎన్‌సిఆర్‌పి పోర్టల్ https://www.cybercrime.gov.in నందు లాగిన్ అయి ఫిర్యాదు నమోదు చేయాలన్నారు.

## సర్వేలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

### మండల ప్రత్యేక అధికారి బాలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ బాలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. ఏ ఒక్క ఇల్లు వదలకుండా సర్వే నిర్వహించాలని, హౌస్ లిస్టు చేసిన ప్రతి ఒక్క ఇంటికి సర్వే స్టిక్కర్‌ను తప్పనిసరిగా అంటించాలని సర్వే ఎన్యుమరేటర్లకు సూచించారు. ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రము1, 3 లలోని విద్యార్థులకు బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర, స్వాతి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సతీష్, మానస ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

### పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ





రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ఫేమస్ శాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సోమల తండా గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాగా మండల పరిధిలోని యడవెల్లి లోని ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో సునీత, ఏపిఎం రమణాకర్‌లతో కలిసి తహసిల్దార్ శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. నిర్ణీత తేమశాతం కలిగిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, సీసీ లు ముత్తయ్య, సరస్వతి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సుభాను, గ్రామ శాఖ అధ్యక్షులు, రాజు, రమేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు ఘనంగా ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం





నూతనకల్, మేజర్‌న్యూస్ : శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని రకాల మాల ధారణ స్వాములకు 60 రోజులపాటు మండల కేంద్రంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి అతిధుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి మొదటి రోజు దాతగా ముందుకు వచ్చిన దేవిరెడ్డి నర్సిరెడ్డి కుటుంబ సభ్యులచే స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం వారి చేతుల మీదుగా గురుస్వాముల సమక్షంలో స్వాములందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు దాచేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా గొప్పదని, ఒక్కరోజు అన్నదానం చేస్తే వెయ్యి గోవులను దానం చేయడంతో సమానం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ సురుకంటి చంద్రారెడ్డి, తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎస్సై మహేంద్రనాథ్, సేవా ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు పోలా నరసింహారావు,సేవా ట్రస్ట్ మండల అధ్యక్షులు కాముని సత్యనారాయణ గురుస్వామి, ఉపాధ్యక్షులు చూడి మధుసూదన్ రెడ్డి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి పగిళ్ల వెంకట్ రెడ్డి గురుస్వామి, గురుస్వాములు తీగల శ్రీనివాసరెడ్డి, బాణాల లింగారెడ్డి, ఆకుల ఉప్పలయ్య, బొడ్డుపల్లి అంజయ్య,కళ్లెం మధు, నాగం సుధాకర్ రెడ్డి, బద్ధం ప్రశాంత్ రెడ్డి, గునిగంటి మల్లయ్య,మహేందర్ రెడ్డి, లింగాల రామచంద్రయ్య, వెంకన్న, అంజి, మల్లేష్,లింగమూర్తి స్వాములు, స్వాములు పాల్గొన్నారు.

## ఆదర్శ రైతు కమిటీ మండల అధ్యక్షుడిగా లింగాల రామచంద్రయ్య



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నూతనకల్ మండల ఆదర్శ రైతు కమిటీ మండల అధ్యక్షులుగా లింగాల రామచంద్రయ్య,ఉపాధ్యక్షులుగా గుగులోత్ బీమా నాయక్ లు ఎన్నికైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి బుధవారం తెలిపారు.కోశాధికారిగా తాళ్లపల్లి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా బోనగిరి సీతారాములు, శేరీ యాదిరెడ్డి, లింగిడి శంకర్, భదావత్ వెంకన్న, కనకం ప్రభాకర్, పల్లె మధుసూదన్, వీరబోయిన వెంకన్న, కనకటి మల్లేష్, జీలకర్ర బిక్షపతి, తొట్ల శ్రీనివాస్, వలమల్ల రమేష్,తాడూరి ఉప్పలయ్య, తాళ్లపల్లి లింగన్నలు ఎన్నికైనట్లు వారు తెలిపారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు నిలిచారు. మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన ఆకుల శ్రీశైలం భార్య విజయ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో 2001-02 పదోతరగతి విద్యనభ్యసించిన తోటి విద్యార్ధులు సమకూర్చిన 33000 రూపాయల నగదును శ్రీశైలంకు అందజేసి స్నేహభావం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులందరు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుని కలిసిన బుర్రి బాలచందర్ గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని పడమటిసోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుర్రి బాలచందర్ గౌడ్ బుధవారం తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### గోళి నరేందర్ రెడ్డి సహకారంతో

# శివాలయం ప్రహరీ గోడ నిర్మాణం



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలకేంద్రంలోని శివాలయం ఆధీనంలో ఉన్న ప్రహరీ గోడ పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టడానికి మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి ముందుకు వచ్చారు. శివాలయం ఆధీనంలో ఉన్న ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని గోళి నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, శివాలయ అయ్యప్ప సేవాసమితి సభ్యులు శుక్లం గురుస్వామి,కుయ్య రమేష్,మాజీ వార్డు సభ్యులు సామల వేణు,కాసుల వెంకటేష్ గౌడ్,కాసుల మహేష్ గౌడ్,పంజాల యాదయ్య గౌడ్, రెడ్డబోయిన మహేష్,ఆవుల రవి,నాంపల్లి శ్రీధర్,కొలిచెలిమ కృష్ణ, శ్రీనివాస్ చారి, నరహరి,రాజు, ఎర్రోళ్ల బాలరాజ్,దేవరుప్పల శ్రీధర్, నరసింహ, రమేష్, సాయిబాబా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పై కొడుకు, కోడలు హత్యాయత్నం

మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లటూరు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో తల్లి పై కొడుకు, కోడలు హత్యాయత్నం చేశారు. రౌతు సైదమ్మ పై కొడుకు సువర్ణ రాజు కోడలు శ్రీలత కర్రలు రాళ్లతో దాడి చేశారు. దీంతో సైదమ్మకు తీవ్ర గాయాలు కాగా హుజూర్‌నగర్ ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. ప్రభుత్వ హస్పిటల్ నుండి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. కొడుకు కోడలు పై మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెవిటి వెంకన్న యాదవ్‌ను సన్మానించిన ఎర్రపహాడ్ నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులుగా నియమితులైన డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ను ఎర్ర పహాడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య తో పాటు పిఏసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్‌లు వారి స్వగ్రామం గుమ్మడవెల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల వెంకన్న, లింగాల సత్తయ్య, పసుల రవి యాదవ్, అనంతుల నాగలింగం, పసుల లింగయ్య, డాక్టర్ వెంకటయ్య, గుండా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన

# 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

## అన్ని రకాల ధాన్యానికి 500 బోనస్ ప్రకటించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



మునగాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కలకోవా గ్రామంలో సిపిఎం పార్టీ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని సంవత్సరం అవుతున్న నేటికీ 6 గ్యారంటీలను అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారే కానీ నేటి వరకు ధాన్యం కొనుగోలు చేయలేదని రైతులు ప్రశ్నిస్తే ధాన్యం మ్యాచర్ లేదని సాకుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. సన్న రకం ధాన్యానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం 500 బోనస్ ప్రకటించడం సమంజసం కాదని అన్ని రకాల ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనకు భవిష్యత్తులో జరగబోయే ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుర్రిశ్రీరాములు, వెంకన్న, సైదా, విజయలక్ష్మి, స్టాలిన్ రెడ్డి, వెంకటాద్రి, స్వరాజ్యం, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# 5 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 5 ఇసుక ట్రాక్టర్లు స్థానిక పోలీసులు పట్టుకున్నారు. అందులో మంగళవారం 4 ట్రాక్టర్లను, బుధవారం 1 ట్రాక్టర్ను కలిపి మొత్తం 5ట్రాక్టర్‌లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్సై సురేష్ తెలిపారు.

# నకిరేకల్‌లో ప్రారంభం అయిన కుల గణన, కుటుంబ సమగ్ర సర్వే



నకిరేకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల గణన సర్వే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను నకిరేకల్ పట్టణం 4వ వార్డు సంతోష్‌నగర్‌లో మున్సిపల్ కమిషనర్ బాలయ్య సర్వే అధికారులు, ఎన్యూమరేటర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు




గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ప్రకృతి వ్యవసాయం విధానాలను పాటించడం ద్వారా భూమి ఫక్ ఆరోగ్యము మెరుగుపడి తద్వారా ఆరోగ్యమైన పంటలు పండించుకుంటు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని ప్రకృతి ప్రేమికుడు సురేష్ గుప్తా గారు తెలిపారు. బుధవారం నాడు కే.వి.కే గడ్డిపల్లి లో ప్రకృతి వ్యవసాయం పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రకృతి ఉత్పత్తుల ప్రదర్శనను ప్రారంభించి తిలకించారు. రైతుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ రైతు కొద్ది మొత్తంలో ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తూ పంటలు పండించుకుంటు తమ తమ కుటుంబ అవసరాలకు వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. దేశీ ఆవులని పెంచుకొంటూ అవు పేడ, ఆవు మూత్రం లను ఉపయోగించుకొని సహజ సిద్ధమైన పద్దతులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చు కోవచ్చునని ప్రస్తుతం ప్రకృతి ఉత్పత్తులకు మంచి మార్కెట్ కూడా ఉన్నదని అన్నారు. కెవికె ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి.నరేశ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ అటారి హైదరాబాద్ వారి సహకారంతో ప్రకృతి వ్యవసాయంపై రైతు శిక్షణ, అవగాహన కార్ర్యమాలు నిర్వహిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. తదుపరి లయోలా అకాడమీ అగ్రికల్చర్ ఇన్చార్జ్ లోయోల అకాడమీ కాలేజీ బ్లాక్ ఇంఛార్జి జే.థామస్, మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ.కిరణ్, నరేష్, టి.మాధురి, ఎన్.సుగంధి, ఎ.నరేష్ కంప్యూటర్ ప్రోగ్రామర్, కే.వి. కే - సిబ్బందిలతో పాటు లోయేల అకాడమీ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్. ఎం.రాగిణి, డాక్టరు జి.జమీన, ఉదయ్ భార్గవ్, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు, ఫైనల్ ఇయర్ చదువుతున్న వ్యవసాయ విద్యార్థిని విద్యార్థులు మరియ రైతులు మొత్తం 113 మంది పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్‌ను సత్కరించిన పల్లెర్ల వెంకన్న గుప్తా

రాజాపేట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న వీరారెడ్డిని తన చాంబర్లో సివిల్ సప్లై ప్యాడి కాంట్రాక్టర్ పల్లెర్ల వెంకన్న గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి



మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామ వాస్తవ్యులు అంచురి పిచ్చిరెడ్డి సోదరులు అంచురి రవీందర్ రెడ్డి కుమార్తె వివాహం ఎల్.బి. నగర్ అమరావతి ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మేళ్లచెరువు మాజీ ఎంపిపి కొట్టే పద్మ సైదేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగిశెట్టి సైదయ్య, రంగిశెట్టి వెంకయ్య, గ్రామ యువ నాయకులు కొట్టే మాధవరావు.

# బీసీ కులగణన సర్వే పక్రియను ప్రారంభించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బీసీ కులగణన సర్వే పక్రియను యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల,సమగ్ర ఇంటింటి కుటుంబనికి సంబంధించిన సర్వేను ఈ పక్రియలో నిర్వహిస్తారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగి శ్రీను, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఏలే చంద్రశేఖర్

వలిగొండ, మేజర్‌న్యూస్ : దీపావళి పండుగ రోజు వలిగొండ మూసీ నదిలో పడి మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను బుధవారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేసి మృతి చెందిన చిన్నారుల తల్లిదండ్రులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, ఎదురుగట్ల వెంకటేశం, అప్పిశెట్టి సంతోష్, యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్ యువ మోర్చా మండల అధ్యక్షుడు మందాడి రంజిత్ రెడ్డి, యువ ప్రధాన కార్యదర్శి ఆమగంటి శివ రేగు శ్రీధర్, ఎర్రవోలు జంగయ్య, కీర్తి వెంకటేశం తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేటీఆర్ కలిసిన కంచర్ల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును బుధవారం హైదరాబాదులోని వారి నివాసంలో నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావుతో కలిసి తమ మేనల్లుడు భరత్ కుమార్ వివాహ శుభ ఆహ్వాన పత్రికను. అందజేసారు. నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తదితరులు వెంట ఉన్నారు.

# వరి పత్తిని తేమతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం



మునుగోడు, మేజర్‌న్యూస్ : వరి పత్తిని తేమతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి అని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తామని చెప్పడంతో పాటు, సన్న వడ్లు పండించిన వారికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతాంగం సన్నవడ్లు ఎక్కువగా సాగు చేశారని అన్నారు. అందుకు వారికి బోనస్ 500 రూపాయలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూసి మద్దతు ధర ఇవ్వాలన్నారు. పత్తి రంగు మారిందని రైతులను మోసం చేస్తూ దళారులు గ్రామాలలో తిరుగుతూ డిజిటల్ కాంటాలు పెట్టి తూకాలలో మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని అందుకే పత్తిని రంగు మారిన అన్ని రకాల పత్తిని తీసుకుని మద్దతు ధర కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మిర్యాల భరత్, సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్,సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రి పోతుల ధనంజయ,సిపిఎం మునుగోడు మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను, యాట యాదయ్య, పగిల్ల మధు, రాజయ్య, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో బుధవారము భారతీయ జనత పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, చిక్క కృష్ణ, గంజి బసవలింగం, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మాధవి, కార్యదర్శి చిత్ర తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లు పారదర్శనంగా జరపాలి

## ఎమ్మెల్యే మందుల సామేల్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా జరపాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం మాదారంలోని టిఆర్ఆర్ కాటన్ మిల్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుక వచ్చిన పత్తిని తూకంలో ఎలాంటి తేడాలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు.రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి కనీస మద్దతు ధర 7521 రూపాయలు పొందాలన్నారు. మధ్య దళారుల మాటలు నమ్మి పత్తిని బయట విక్రయించవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. శాలిగౌరారం మండలంలో దశల వారీగా తారు రోడ్లు వేయిస్తాన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, తహసీల్దార్ పి.యాదగిరి, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి, సింగల్ విండో ఛైర్మెన్ తాళ్లూరి మురళీ, మార్కెట్ కార్యదర్శి చీనా నాయక్, సీసీఐ సీపీఓ రాజు, ఇంచార్జ రాజశేఖర్, కాటన్ మిల్ యజమాని తానం జోజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, నాయకులు నోముల జనార్దన్, పాదురి శంకర్ రెడ్డి, బెల్లి వీరభద్రం, వేముల గోపినాథ్, అల్లి సైదులు, బొమ్మగాని రవి,నీకోల్ రెడ్డి, నోముల రవికుమార్, తోటకూరి పరశు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళికి చదువు, విజ్ఞానం ఎంతో ముఖ్యం

## -డా. పెండెం కృష్ణ కుమార్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మానవాళికి చదువు, విజ్ఞానం ఎంతో ముఖ్యమని ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నాలుగు సార్లు పొందిన విభిన్న పాత్రాభినయ కళాకారులు, సమాజ సేవకులు, రచయిత డా. పెండెం కృష్ణ కుమార్ అన్నారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు మేరకు రాష్ట్రపతి భవన్ లో ప్రత్యేక సమావేశమై ప్రశంసలు పొందిన ఆయన మండల పరిధిలోని సింగిరెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలకు సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ, నెహ్రూ, శ్రీనివాస రామానుజన్, సావిత్రిబాయి పూలే చిత్రపటాలు, మెడికల్ కిట్టు, వాటర్ క్యాన్, వాలీబాల్, క్రికెట్ బ్యాట్, బాల్, స్కిప్పింగ్ రోప్స్, మల్టిపుల్ చెస్ గేమ్, వరల్డ్, ఇండియా మ్యాప్స్, గోడ గడియారం, విటమిన్ సి టాబ్లెట్లు, క్లాత్ బాగ్స్ బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ కృష్ణ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల క్రీడా సామాగ్రిని దేశభక్తిని పెంపొందించడానికి దేశ నాయకుల పటాలను, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రవేత్తల పటాలను, పర్యావరణ పరిరక్షణ అలవర్చడానికి క్లాత్ బ్యాగులను అందించి పాఠశాలను సందర్శించడం మంచి విషయాలను చెప్పి విద్యార్థులలో ఎంతో స్ఫూర్తిని నింపిందని, అది వారి భవిష్యత్తుకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని, ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు వారి కృషి ఎంతో ప్రశంసదాయకమని, వందలాది పాటశాలల్లో చేసిన సేవలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 333 పాత్రలలో హిస్టారికల్, మైథాలజికల్, సోషల్, స్వతంత్ర సమరయోధులు, స్త్రీ, పురుష అన్ని రకముల పాత్రలలో నటించిన కృష్ణ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నల్ల శ్రీనివాసులు, సరిత, ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధికి టీజి క్యాబ్ విరాళం



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ పాలకవర్గం ముఖ్యమంత్రి సహాయనిధికి బుదవారం రూ.1,51,01,116/- చెక్కును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విరాళంను అందజేశారు.సీఎంను కలిసి విరాళం అందజేసిన వారిలో టిజిసిఏబి చైర్మన్ ఎం.రవీందర్ రావు, వైస్ చైర్మన్ కె.సత్తయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పలువురు డైరెక్టర్లులు ఉన్నారు.

# కుల గణన సర్వేను ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యేలు



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని నిర్ణయించడంతో బుధవారం మండల కేంద్రంలో కుల గణన సర్వేను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మందుల సామిల్ వేముల వీరేశం మదర్ డైరీ చైర్మన్ గుప్త అమిత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే విషయంలో ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, కుటుంబ సర్వే ముఖ్య ఉద్దేశం ప్రతి వ్యక్తి ఆర్థిక సామాజిక విద్యా కులానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించడమేనని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా అధికారులు. మీ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు వారికి సహకరించి మీ యొక్క కుటుంబం సమాచార వివరాలు వారికి తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి కొయ్యల కాల్చివేతతో కాలుష్యం

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ఖరీఫ్ సీజన్ సంబంధించి రైతులు వారి వ్యవసాయ పొలాల్లో పండించిన వరి ధాన్యాన్ని కోసి,ఆరబెట్టి, అమ్మేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ఇదే క్రమంలో రైతులు వారి వ్యవసాయ పొలాల్లో కోసిన వరి పంటకు సంబంధించి మిగిలిన వరి కొయ్యలను నిప్పు పెట్టి, కాల్చి వేస్తుండడంతో తీవ్రమైన వాయు కాలుష్యం ఏర్పడుతుంది. ప్రయాణికులు పొగతో ఇబ్బంది పడుతున్నారు.



# సీఎం మూసి పునర్జీవం పాదయాత్ర సభ స్థలాన్ని పరిశీలన

## పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు రాచకొండ కమిషనర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : ఈనెల 8న జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పక్షాన పునర్జీవం పాదయాత్ర వలిగొండ మండలం సంగెం మూసి బ్రిడ్జి వద్ద పాద యాత్ర స్థలాన్ని పరిశీలించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మదర్ డైరీ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి రాచకొండ కమీషనర్ సుదీర్ బాబు బుధవారం పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మూసి పక్షాలన పాదయాత్రకు పటిష్టత్మకంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అంతేకాకుండా మూసి పక్షాలన పునర్జీవం లక్ష్యమే ధ్యేయంగా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని రైతులకు ప్రజలకు జిల్లా నాయకులు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. అధికారులు అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ నూతి రమేష్, రాజ్, నాయకులు వెంకన్న గౌడ్, బద్దం భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్ రావు మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ నాటువైద్యుడు పొనుగోటి అంజన్ రావు బుధవారం తెల్లవారుజామున ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అంజన్ రావు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల అర్పించి మృతుడి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలోరాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు అంజన్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మునగాల వెంకటేశ్వరరావు, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్, రైతు సంఘం జిల్లా కోశాధికారి బుర్ర శేఖర్, పొనుగోటి విజయ రామారావు, బిజెపి మండల అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, చిన్మయి హాస్పిటల్స్ అధినేత ఊరిపక్క నాగేష్, బచ్చు రామకృష్ణ, మాజీ ప్రజా ప్రతినిధులు యరగండ్లపల్లి మాజీ సర్పంచ్ మాదం శాంతమ్మ వెంకటయ్య, కట్కూరి వెంకటేష్ గౌడ్, నల్ల యాదయ్య గౌడ్, ఆయా పార్టీలకు చెందిన నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఇటీవల మరణించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు గార్లపాటి చంద్రారెడ్డి కుమారుడు గార్లపాటి అరవింద్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన కొండపర్తి గోపయ్యచారి తండ్రి కొండపర్తి సత్యనారాయణచారి, మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన మండాది రమేష్ తల్లి మండాది మల్లమ్మ మృతి చెందగా బుధవారం వారి గృహాలకు మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ విచ్చేసి మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, పిఎసిఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, షేక్ భాష, తూముల ఇంద్రసేనారావు, మండల నాయకులు రామినేని కృష్ణయ్య, జూలకంటి వెంకటరెడ్డి, బాదే ధర్మయ్య, చెన్ను శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకన్న, బిట్టు నాగేశ్వరావు, ధనియాకుల సత్యనారాయణ, కేశిరెడ్డి రాంకోటిరెడ్డి, పొదిల నాగార్జున, మండలి కృష్ణ,ఎగ్గడి మురళి, దాచేపల్లి సుధాకర్, మీసాల లచ్చయ్య, మీసాల లింగయ్య, నల్లపు శ్రీనివాస్, దాచేపల్లి సుధాకర్, రణపంగ సైదులు, రణపంగ నరసయ్య, రణపంగ దుర్గయ్య, మామిడి నవీన్, బట్టిపల్లి మధు, వెంకన్న, గుండు మణిదీప్, నూకల వెంకన్న, సలిగంటి సీతారాములు, మృతుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలి

## నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కులగణన సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలి అని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. బుదవారం మండలంలోని గుడాపూర్ గ్రామంలో చేపట్టిన కులగణన సమగ్ర కుటుంబ సర్వేను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె డోర్ టు డోర్ స్టిక్కర్లను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని వరి, పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. మునుగోడు మార్కెట్ యాడ్‌లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తేమ శాతాన్ని పరిశీలించి ఎగుమతి చేయాలని సిబ్బందికి సూచించారు. దిగుమతి అయిన ధాన్యాన్ని వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుల ఖాతలో అమౌంట్ పడే విధంగా చూడలాన్నారు.అనంతం కార్తికేయ కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన పత్తిని పరిశీలించారు. సీసీఐ, మార్కెట్ అధికారులు తేమశాతం పేరుతో నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విదంగా రైతులు పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ప్రతి రైతు వాహనం దగ్గరికి వెళ్లి తేమ శాతం చూడాలన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పైరలిలకు తావు లేదన్నారు. రైతులు ఆందోళన పడవద్దన్నారు. యెట్టి పరిస్థితిలోను సీసీఐ కొనుగోలు కేంద్రాలల్లో దళారులకు అవకాశం లేదన్నారు. దిగుమతు అయిన పత్తిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి అమౌంట్ పడే విధంగా సీసీఐ అధికారులు చూడాలన్నారు. ఆమె వెంట మండల తహసిల్దార్ ఎం.నరేందర్, మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ ఆర్ఐ సట్టు నాగరాజు, సీసీఐ కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ నీమ్జ, సీసీఐ సిబ్బంది మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

# రాబర్ట్ వాద్రా కోసమే మూసి ప్రాజెక్టు

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



యాదగిరి గుట్ట, మేజర్‌న్యూస్ : సిఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి ముఖ్యమంత్రి హోదాలో రావడం హర్షనీయం అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. యాదగిరిగుట్టకు రానున్న సిఎం రేవంత్ రెడ్డి ఇక్కడి ప్రాంతానికి ఏం చేస్తారో కూడా స్పష్టంగా హామీ ఇవ్వాలని కోరారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ హయాంలో గుట్టపైన అవినీతి జరిగిందన్న కాంగ్రెస్ నేతలు ఆ అవినీతిపై ఇప్పటివరకూ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదో తెలపాలన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా షాపులు ఇండ్లు కోల్పోయిన వారికి ఇంతవరకూ ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని వారికి కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యాదగిరిగుట్ట అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఎన్నికల హామీలలో భాగంగా పట్టణంలోని బ్రిడ్జిని తొలగిస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటివరకూ చర్యలు తీసుకోలేదని అన్నారు. కొండపైన కొత్తగా షాప్ ల కేటాయిస్తున్నట్టు తెలుస్తుంది దీంట్లో స్థానిక బారీగా ముడుపులు ముడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. మరియు మూసీ విషయంలో పునరుజ్జీవనం అయినా ప్రక్షాళన అయినా ఏదైనా భారతీయ జనతా పార్టీ సపోర్ట్ చేస్తుందని, మూసీ సుందరీకరణకు బిజెపి వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు. కానీ మూసీ పునరుజ్జీవనానికి లక్షా యాభై వేల కోట్లు అంటున్నారు. కానీ అవన్నీ ఎక్కడినుండి తెస్తారని, ఇప్పటికే కేవలం 10 నెలల్లో 70 వేల కోట్ల అప్పు చేసిన మీరు లక్షా యాభై వేల కోట్లు ఎక్కడి నుండి తెస్తారో చెప్పాలన్నారు. మూసీ పునరుజ్జీవనానికి సంబందించి ఇప్పడివరకు డిపిఆర్ లేకుండానే టెండర్లు ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలకు న్యాయం చేసిన తరువాతనే ముందుకు వెల్లాలని సూచించారు. మూసీ వెంట పేదల ఇండ్లు తొలగించకుండానే మూసికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి సుందరీకరణ చేయాలని సూచించారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతగాక మూసీ ప్రక్షాళన అని, హైడ్రా అని ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. మూసీ పేరుతో పేద ప్రజలకు అన్యాయం చేస్తే బిజెపి మాత్రం ఊరుకోదని పేదల పక్షాన పోరాడతామని హెచ్చరించారు. మూసీ పేరుతో బిఆర్ఎస్ చేసిన మోసాన్నే కాంగ్రెస్ కూడా చేస్తుందని అన్నారు. కేవలం సోనియా అల్లుడు రాబర్ట్ వాద్రాకు మూసీ ప్రాజెక్టు అప్పగించడం కోసమే అని దుయ్యబట్టారు. ఇక మంత్రులు, భువనగిరి ఎంపి సియోల్ వెళ్లి చుంగ్ చాంగ్ కాలువను సందర్శించారని కానీ సియోల్ పట్టణ జనాభా ఎంత ఆ నది విస్తీర్ణం ఎంత అనేది కూడా ఆలోచించాలని అన్నారు. కేవలం వినోదం కోసం పర్యటనకు వెళ్లారు తప్ప ఆ పర్యటన వల్ల ఒరిగేదేం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, కార్యదర్శి కాదురి అచ్చయ్య, ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్, పట్టణ కార్యదర్శి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పక్కిరు రాజేందర్ రెడ్డి కర్రె ప్రవీణ్, ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్, లెంకల్పల్లి శ్రీనివాస్, పలుగుల సురేష్, మందోజు నరేష్, వాల్మీకి అజయ్, బూడిద నవీన్, దోమట నరేష్, కర్రె శ్యామ్, గడ్డమీది శ్రీకాంత్, కర్రె లక్ష్మయ్య, వంగ శ్రీకాంత్, భోగ అజయ్,పాల్గొన్నారు.

# జడల యశీల్ గౌడ్ ఫౌండేషన్ చేయూత

భువనగిరి మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని ఆకుతోటబావి తండా గ్రామ పంచాయితిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నిరుపేద కార్యకర్త ధరావత్ నర్సింహ్మ మరణించడంతో ,వారి అంత్యక్రియల కోసం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జడల యశీల్ గౌడ్ తన ఫౌండేషన్ సహకారంతో రూ॥10వేల ర్థిక సహయంను అందించారు.ఈ కార్యక్రమములో కేశవపట్నం రమేష్ పంతులు,కేతావత్ సుధాకర్,హలవత్ రెడ్డి తేజావత్ శ్రీనివాస్,ముడావత్ శ్రీనివాస్,కొండూరు సత్యనారాయణ,మధుగని వేణుగోపాల్,కంది శంకర్ తదితరులు పాల్గోన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా వెలసిన శ్రీ శబరికొండ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులు బుధ వారం విశేషంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో గణపతి పూజ, సుబ్రమణ్య స్వామి, ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ నేతృత్వంలో లక్ష్మీ గణపతి హోమం భక్తిశ్రద్ధలతో జరిపారు. విచేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అయ్యప్ప సేవా సమితి చైర్మన్ కనిగిరి గోవర్ధన్, గురుస్వాములు మట్ట యాదయ్య గౌడ్, గెలవల య్య, అండే కార్ శేఖర్, రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వినీత్ పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘ సభ్యులకు చేప పిల్లల పంపిణీ



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు జిల్లా మత్స్య సహకార సంఘం అధికారి నాగు నాయక్ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఏడు మండలాలకు గాను మండలానికి లక్ష చొప్పున చొప్పున 7 లక్షల చేప పిల్లలను మత్స్య సహకార సంఘ సభ్యులకు అధికారులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ ఉపేందర్ మాట్లాడుతూ మత్స్య సహకార సంఘ సభ్యులకు రవ్వ, బొచ్చ, బంగారు తీగలు వంటి మూడు రకాల చేప పిల్లలను కుంటల్లో చేపల పెంపకం కోసం చేప పిల్లలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధికారులు సుమలత, మల్లికార్జున్, సతీష్, సుజాత పాల్గొన్నారు.

# ఉస్మానియా మసీదు అభివృద్ధికి కృషి చేయాలి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పట్టణంలోని ఉస్మానియా మసీద్ అభివృద్ధికి చేయాలని కోరుతూ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అసదుల్లాను టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, హాజీ అబ్దుల్ మజీద్‌లు బుధవారం హైదరాబాదులో కలిసి కోరారు. ఈ సందర్భంగా అజీజ్ పాషా మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సీఈవో త్వరలో హుజూర్‌నగర్‌కు వచ్చి వక్ఫ్ బోర్డు ఆస్తులను ఆస్తులను, మజీదులను సందర్శిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. మజీద్ లో పనిచేసే ఇమామ్, మౌజన్ లకు ప్రతి నెల వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కోట్లాది రూపాయల విలువైన ఒక వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని కాపాడాలని సీఈఓను కోరారు. మజీద్‌లో మౌలిక వసతుల కొరకు పనులు ప్రారంభించాలని, మజీద్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఈఓకు వినతి పత్రం అందజేసి సమస్యలను వివరించినట్లు ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సర్వేను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



రాజాపేట, మేజర్‌న్యూస్ : రైతులు తమ పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని రాజపేట మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్ అన్నారు. సోమవారం మండలంలోని దూది వెంకటాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్‌తో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. నేమిల, పారుపల్లి, బొందుగుల, జాల, కొత్త జాల, సింగారం, పాము కుంట, కుర్రారం గ్రామపంచాయతీలను సందర్శించి ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను పరిశీలించరు. ఉదయం పూట పంచాయతీ కార్యదర్శులు మధ్యాహ్నం ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన వాకిటి అనంత రెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన సారగండ్ల నవీన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర నరసింహ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సురేష్, దామెర అంజయ్య, పరమేశ యూత్ అధ్యక్షులు రేఖ మత్స్యగిరి ఎర్ర సాయి మాటూరు సాయి నిమ్మల గుట్ట చిలకమర్రి శ్రీనివాస్ చారి బండి రవి బుర్ర శ్రీకర్ బోగారం ఎల్లయ్య క్యాదరి నరేష్ బుర్ర శివ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటిని సర్వేకు ప్రజలందరూ సహకరించాలని మండల నోడల్ అధికారి భానునాయక్ కోరారు. బుధవారం మండలంలోని వేపల సింగారం గ్రామంలో చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ఆయన గ్రామపంచాయతీ సూపర్ సూపర్ వైజర్ జె.శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సర్వేకు వచ్చే అధికారులకు సహకరించి కుటుంబ సభ్యుల వివరాలను తెలపాలన్నారు. కార్యక్రమంలో ఎనిమినేటర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### – విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మృతి చెందిన కాడెద్దు



నాగారం, మేజర్‌న్యూస్ : నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన రైతు ఆకుల నాగయ్య కు చెందిన సుమారు 90000 ఎద్దు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో బుధవారం రైతు విద్యుత్ ఏఈ,లైన్మెన్ నిర్లక్ష్యంతో ఎద్దు చనిపోయిందని నాగారం పోలీస్ స్టేషన్లోలో విద్యుత్ అధికారులపై ఫిర్యాదు చేశారు. వెటర్నరీ డాక్టర్‌చే పోలీసులు పంచనామ నిర్వహించారు.

# నల్గొండ రూరల్‌కు ప్రత్యేక తహసీల్దార్ కార్యాలయం ఉండాలి

### ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ రూరల్ మండలానికి ప్రత్యేక తహసిల్దార్ కార్యాలయమును వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో సీపీఐఎం నల్లగొండ మండల ఎనిమిదో మహాసభలు జరిగాయి. ఈ మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్ నాయకులు కుడతల భూపాల్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్లను ప్రోత్సహిస్తుంది తప్ప పేద ప్రజలను హక్కును చేర్చుకొని ఆదుకున్న పరిస్థితి లేదన్నారు ఆదని అంబానీలకు అండదండలుగా ఉంటూ పేద ప్రజలపై శనివారం మోపుతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రోత్సహిస్తున్నారని దానిని వ్యతిరేకంగా ప్రజల ఉద్యమించాలని అన్నారు సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలని వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాన్ని కేటాయించి ఇండ్లు నిర్మించడం కోసం బడ్జెట్‌ని రూపొందించాలని రేషన్ కార్డు లేని నిరుపేద కుటుంబాలకు వెంటనే రేషన్ కార్డులను ఇవ్వాలని ఇప్పటికే నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని ఇంత ముందుకు ఎంపిక చేసిన అర్హులకు వెంటనే ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు మండలంలో వ్యవసాయం మీద ఆధారపడి అనేక రైతులు ఆధారపడి ఉన్నారని వెంటనే సాగునీటి పంటకాలను తొవ్వి ప్రతి ఎకరానికి నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాలుగా చేసినటువంటి కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమం ప్రకటించి ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేయాలని అన్నారు. ఈ మహాసభ కొండ అనురాధ దొండ కృష్ణారెడ్డి నలపరాజు సైదులు అధ్యక్ష వహించిగా అతిథులుగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పాలడుగు ప్రభావతి మండల కార్యదర్శి నలపరా సైదులు మండల కమిటీ సభ్యులు జిల్లా అంజయ్య కోండ వెంకన్న పోలే సత్యనారాయణ బొల్లు రవీందర్ కట్ట అంజయ్య మల్లె పోయిన లింగస్వామి బొల్లోజు పార్వతమ్మ వెంకటమ్మ యాదగిరి అంజయ్య, జానయ్య పాల్గొన్నారు.



### వివిధ వార్డులలో

# క్షేత్రస్థాయిలో పర్యటించిన చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం చెపడుతున్న సామాజిక,ఆర్థిక,విద్య,రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు,మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి వివిధ వార్డులలో క్షేత్ర స్ధాయిలో పర్యటించి విన్యుమరెటర్లు చేయి సర్వేల పనులను పరిశీలించినారు.ఈ సందర్బంగా మాటలాడుతు ప్రతి ఇంటిని సందర్శించి స్టీకరింగ్ చేసి ఇండ్లను గుర్తించాలని,ఆ తదుపరి సర్వే షీట్ ప్రకారం పూర్తి సమాచారం తీసుకోవాలని,అందుకు పట్టణంలోని ప్రజలందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ అధికారులు,టీచర్లు,సిబ్బంది,రిసోర్స్ పర్సన్స్,అంగన్వాఢీ టీచర్లు పాల్గోన్నారు.

# సూర్య కిరణ్ మానసిక కేంద్రం ఆరోగ్య శిబిరం

### బొమ్మరాబోయిన కేశవులు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ జన్మదినోత్సవంను ఆ సమితి సభ్యులు నల్గొండలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో కామినేని మెడికల్ కాలేజీ సౌజన్యంతో ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ పిల్లల సమక్షంలో కేకు కోసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.కేశవులు మాట్లాడుతూ తన పుట్టినరోజు సంధర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు పిల్లల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. 2009 లో సమాచార హక్కు పరిరక్షణ సమితి స్థాపించిన నాటి నుంచి సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించడంతో పాటు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ పౌరులను చైతన్యం చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో, దేశంలో జరిగే అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగం పై ప్రజలను చైతన్యం చేయడంతో పాటు, అవగాహన సదస్సులు నిర్వహించి ఓటింగ్ శాతం పెంపొందించేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు. ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, సదస్సులు నిర్వహించి ఓటింగ్ శాతం పెంపు కోసం యువతను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల వికాసం కోసం, వారి అభివృద్ధికి ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు వివరిస్తూ, అవి సక్రమంగా అమలయ్యేందుకు సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు గ్రామ, మండల, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో రానున్న కాలంలో విస్తృతంగా సామాజిక, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని, సమాజ సంక్షేమానికి కృషిచేస్తానని తెలిపారు. సూర్య కిరణ్ మానసిక వికలాంగుల సంస్థ నిర్వాహకులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. దాతలు ముందుకు వచ్చి ఈ పాఠశాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసాధానా సమితి జాతీయ అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, సీడీపీవో నిర్మల, వన్ టౌన్ ఎస్ఐ శంకర్, సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు శైలజ, వరలక్ష్మి, కామినేని ఆసుపత్రి వైద్యులు డా.గవర్ధిని, డా.దివ్య శ్రీముఖి, పీర్వో కిరణ్, సతీష్, సమాచార హక్కు పరిరక్షణ సమితి సభ్యులు పిట్టల శంకర్, మేకల శ్రీహరి, గీత, భోనగిరి సందీప్, తాళ్ళ నిరంజన్, ఎన్.రాజేంద్రప్రసాద్, రాంబాబు, దయాకర్, మెట్టు మధు, ఎస్.హెచ్.పీ.ఎస్, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా కొట రామచంద్రారెడ్డి ఎన్నిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : సిపిఎం భూదాన్‌పోచంపల్లి మండల కార్యదర్శిగా కొట రామచంద్రారెడ్డి మంగళవారం భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో నిర్వహించిన మండల 8వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికై నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు. ఈ సందర్భంగా బుధవారము విలేకరుల సమావేశంలో మండల కార్యదర్శి కొట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ మండల మహాసభలో గత మూడు సంవత్సరాలుగా పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల గురించి చర్చించుకొని ఇంకా మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో నిర్వహించే ప్రజా ఉద్యమాల కర్తవ్యాలను రూపోందించామని అన్నారు. మహా సభలు సందర్భంగా గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి లేదా ప్రస్తుత బహిరంగ మార్కెట్‌లో ఉన్న రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, పిల్లాయిపల్లి కాలువను పూర్తిస్థాయిలో పూర్తిచేసి కాల్వలపై ఆయా గ్రామాల్లో బ్రిడ్జిలను నిర్మాణం చేయాలని, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టం పరిహారం చెల్లించాలని, సన్న రకం వరి ధాన్యంతో పాటు దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా బోనస్ చెల్లించాలని, మూసీ ప్రక్షాళన చేపట్టి విషకాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణా జలాలను అందించాలని, ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలతో పాటు ఇంటి స్థలం లేని పేదలందరికీ 150 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, మండలంలోని వివిధ గ్రామాల మధ్యన ఉన్న లింకు రోడ్లను వెంటనే పూర్తి చేయాలని, ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులను నడపాలని, అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్స్ ఇవ్వాలని, మండలంలో వివిధ పరిశ్రమల నుండి వెలుబడుతున్న కాలుష్యాన్ని నివారించాలని, స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మండలంలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హత కలిగిన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వము ప్రకటించిన హామీలను అమలు చేయాలని, మండలంలో ఉన్న భూ పంపిన నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. రానున్న కాలంలో ఈ తీర్మానాల అమలు కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు కొనసాగిస్తామని తెలియజేసినారు. అనంతరం 13 మందితో నూతన మండల కమిటీని ఆరుగురితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నారని మండల కార్యవర్గ సభ్యులుగా పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, కమిటీ సభ్యులుగా నెలికంటి జంగయ్య , కలుకూరి బిక్షపతి , నోముల కృష్ణారెడ్డి , పత్తి బిక్షపతి , కోట అశోక్ , సామ జంగారెడ్డి , బోయపల్లి పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పోచంపల్లిలో ఇంటింటి కుటుంబ సర్వే

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన సర్వే బుధవారము భూదాన్ పోచంపల్లి మండలము, పురపాలక కేంద్రంలో ప్రారంభించారు. మండలంలోని 22 గ్రామాలలో ఈ సర్వేకి సంబంధించి మొదటి దశలో అన్ని గ్రామాలలోనూ 69 మంది సర్వేలో శిక్షణ పొందిన సర్వేయర్లు ప్రతి ఇంటికి తిరుగుతూ ఆ ఇంటిని లిస్టులో రాస్తూ స్టిక్కర్ అంటించారు.తదుపరి దశలో స్టిక్కర్ అంటించిన ప్రతి ఇంటికి వెళ్లి వాస్తవ సర్వే షెడ్యూల్లో ఉన్న వివరాలు సేకరించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్ గౌడ్ తెలిపారు. పురపాలక కేంద్రంలో మొత్తము 41 బ్లాకులకు గాను 35 మంది ఎన్యూమరేటర్లు (వార్డు అధికారులు, ప్రభుత్వ, అంగన్వాడీ టీచర్ల లతో కుటుంబ సర్వేను నిర్వహించారు.ప్రస్తుతము ఇండ్లు, కుటుంబాల సంఖ్య సర్వే చేసిన తదుపరి 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించి ఈనెల 9నుండి కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ తెలిపారు.



# మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

## పాల్గొన్న జడ్పీ డిప్యూటీ సిఈవో శిరీష




మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జడ్పీ డిప్యూటీ సిఈవో శిరీష పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటి సర్వే చేసే సమయంలో ఎన్యుమ రేటర్లు ఇబ్బంది పడకుండా కుటుంబ సభ్యుల నుండి పూర్తి సమాచారాన్ని సేకరించాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతుల కల్పన చేయాలన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, సంక్షేమ పథకాల అమలు, ఇంటింటి సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఆకుపాముల, ముకుందాపురం, బరాఖత్ గూడెం గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. రైతులు దళారుల మాయ మాటలు నమ్మి మోసపోకుండా తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం సన్న ధాన్యానికి ప్రకటించిన 500 రూపాయల బోనస్‌ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏవో రాజు, ఎంపీఓ దారా శ్రీనివాస్, ఏపీవో శైలజ, కార్యదర్శులు, రెన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు గుర్తించి పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోనిలో 20 వార్డ్ తిరిగిన మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్ అక్కడ ఉన్న సమస్యలు గుర్తించి వెంటనే కోటగురుజు బజార్లో కర్నాటి సైదులు ఇంటి ముందు మురికి కాలువకు కలిపిన సిమెంట్ పైప్ వద్ద ఇరుకుగా ఉండి చెత్త అంతా జామ్ అయ్యి నీళ్ళు సరిగ్గా వెళ్ళడం లేదని సిమెంట్ పైప్ తీసివేయించి దాని స్థానంలో తిరిగి మురికి కాలువ కట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చౌగోని రాములమ్మ-సైదులు, శ్రీకాంత్ కాంట్రాక్టర్ కొండ శివ, స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పాలకవర్గ సభ్యుల రాజీనామాతో అవిశ్వాస సమావేశం నిలుపుదల

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వారం. ఐదవ తారీకు జరగవలసిన అవిశ్వాస తీర్మానం, డిసిఒ అత్యవసర కార్యాలయ పనుల వలన, 6తారీకు ఆవిశ్వాసి తీర్మానాన్ని వాయిదా వేసినారు. జరగవలసిన అవిశ్వాస తీర్మానం ఐదో తారీకు జిల్లా సహకార అధికారికి ఏడుగురు పాలకవర్గ సభ్యులు రాజీనామా సమర్పించారు. వారి రాజీనామాలతో అవిశ్వాస తీర్మానం నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా సహకార అధికారి లెటర్‌తో తెలియపరిచారు.

# స్వర్ణగిరిలో "శ్రీ సుదర్శన నారసింహ హవనం"



భువనగిరి మేజర్‌న్యూస్ःస్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను గైకొనినారు.స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను నిర్వహించారు.అనంతరం స్వామి వారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి తీసుకువచ్చినారు.అనంతరం సుగంధ భరితమైన పుష్పమాలలను పట్టు పితంబరాలను మేళతాళమృదంగ ధ్వనుల మధ్య తీసుకు వచ్చి స్వామి వారకి 'తోమాల'సేవను, మేల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించినారు.స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు పద్మ పుష్పాలతో అష్టదళ పాదపద్మారాధన సేవను నిర్వహించారు.

# తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆవిర్భావ సభ జయప్రదం చేయండి

## టిఆర్‌జిఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కోర్ర శంకర్ నాయక్




తిరుమలగిరిసాగర్, మేజర్‌న్యూస్ : ఈనెల 10వ తారీఖున హైదరాబాద్ సోమాజి గూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆవిర్భావ సభను గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని ఆ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కొర్ర శంకర్ నాయక్ ప్రజలను కోరారు. బుధవారం స్థానిక తిరుమలగిరి మండల కేంద్రంలో టిఆర్‌జిఎస్ ఆవిర్భావ సభ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులు హరించి వేయబడుతున్నాయని, షెడ్యూలు ప్రాంతాల పరిరక్షణ, ఆరో షెడ్యూల్ హక్కుల ఉల్లంఘన, ఏజెన్సీ ప్రత్యేక హక్కులు నిరంతరం కాలరాయపడుతున్నాయని, రాజ్యాంగబద్ధంగా కల్పించిన రిజర్వేషన్లు అమలు జరగటం లేదని, ప్రభుత్వ రంగం కుషించుకోబోతున్నదని ఈ నేపథ్యంలో విస్తృతంగా పెరిగిన ప్రైవేట్ రంగంలోని రిజర్వేషన్లు అమలు చేయాలని నూతనంగా ఏర్పడే తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం టి ఆర్ జి ఎస్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నది. భారతదేశ గిరిజనులు తెగలపైన విస్తృతమైన అధ్యయనం చేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన మేరికలాంటి యువత రాజకీయ పార్టీలకు అనుబంధం ఏర్పరచుకొని గులాం గిరి చేయకుండా గిరిజనుల హక్కుల పరిరక్షణ సమస్యలపై పోరాటమే చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఈ సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు ఈ ఆవిర్భావ సభకు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌జిఎస్ రాష్ట్ర నాయకులు రమావత్ జవహర్ నాయక్ టి ఆర్ జి ఎస్ జిల్లా నాయకులు కోర్ర రాజు నాయక్ మెగావత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తాం

## ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి మరింత కృషి చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నరు. బుధవారం నల్గొండ జిల్లా మత్స్యశాఖ నిర్వహించిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కృష్ణ నదిలో విడుదల చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో మొత్తం చేప పిల్లలు 13,లక్షల 72,000 చేపలను పంపిణీ చేశామని అన్నారు. ముఖ్యంగా కట్ల చాపలు నలభై శాతం,రోహు యాభై శాతం, మిరుగాల10%, విడుదల చేసినట్లు నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లలను వేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు నాగార్జునసాగర్ కృష్ణ నదిలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ వల్ల భవిష్యత్ లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లలను పూర్తి స్థాయిలో లెక్కించి విడుదల చేసే వరకు నాగార్జునసాగర్ మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. చేప పిల్లల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులకు తెలియపరచాలన్నారు. పంపిణీలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమణ ఎమ్మెల్యే జైవీర రెడ్డికి సాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే జైవీర రెడ్డి చొరవతో నాగార్జునసాగర్ కృష్ణా నదిలో ప్రస్తుతం కంటే ఇంకా ఎక్కువ చేప పిల్లలను నదిలో విడుదల చేసేందుకు నాగార్జునసాగర్ మత్స్యకారులకు తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, అనుముల వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, ఎస్పీఎఫ్ ఎస్సై రఘుబాబు, జిల్లా మత్స్యశాఖ సూపర్డెంట్ శ్రీను, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ కిషోర్, రఘురామ్, రాజేష్, నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# సుదర్శన చక్రమునకు నవ కలశ స్నపనం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడము వేయుటకు సంకల్పించి బుధవారం రోజు గోపురమునకు కళావరోహణ అనే కార్యక్రమమును దేవస్థాన ప్రధానార్చకులు ఆధ్వర్యంలో కార్యనిర్వహణాధికారి, అనువంశిక ధర్మకర్త సమక్షంలో వైభవంగా నిర్వహించారు. విశేషంగా గోపుర సుదర్శన చక్రమునకు నవ కలశ స్నపనం గావించి గోపురమున ఆవాహిత దేవతలందరినీ కలశము నందు ఆవాహన చేసుకున్నారు. బంగారు తాపడం పూర్తి అయిన తర్వాత పునః కుంభాభిషేకం గావిస్తారు.



# అవినీతి సిఈఓ కోసం డైరెక్టర్ల రాజీనామా

## సర్వారం సిఏసిఎస్ చైర్మన్ వీరరెడ్డి శంబిరెడ్డి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం జరగవలసిన అవిశ్వాస సమావేశాన్ని నిలుపుదల చేస్తున్నట్లు డిసిఓ పద్మ ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత పిఏసిఎస్ చైర్మన్ షంబి రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సంఘంలోని పాలకవర్గ సభ్యులలో మెజారిటీ సభ్యులు ఏడుగురు పాలకవర్గ సభ్యులు పదవికి రాజీనామాలు చేయడంతో గత నెల రోజుల నుంచి సాగుతున్న అవిశ్వాస తీర్మానం ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. అవినీతి సీఈఓ కోసం డైరెక్టర్లు రాజీనామా చేశారని సంఘములో ఏడుగురు డైరెక్టర్లు రాజీనామా చేయడం దుర్మార్గమైన చర్య అని సర్వారం పిఏసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరంలో ఒకసారి అవిశ్వాసం పెట్టి వీగిపోయారని, ఎట్టకేలకు చైర్మన్ పదవి నుండి నన్ను దించాలని కంకణం కట్టుకొని పట్టుదలతో మరోసారి అవిశ్వాస తీర్మానం పెట్టి పూర్తిగా విఫలమైపోయారన్నారు. అవినీతితో సస్పెండ్ అయిన సిఈఓ అడుగుజాడల్లో నడిచి అతడు ఇచ్చిన కాసులకు కక్కుర్తి పడి చివరకు రాజీనామా చేసి విజ్ఞతను కోల్పోయారన్నారు. సంఘంలోని కొంతమంది సభ్యులు ఒక పార్టీతో గెలిచి మరో పార్టీకి మద్దతు పలికే వ్యక్తులకు రానున్న రోజుల్లో ప్రజలే సమాధానం చెప్పాలని కోరారు. సంఘం కోసం సంఘ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని నష్టాల్లో ఉన్న సంఘాన్ని లాభాల్లోకి తీసుకెళ్తున్నానని ఆయన తెలిపారు.

# ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలి

## మండల స్పెషల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి



చివ్వేంల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుంపుల గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తప్పుడు సమాచారం ఇవ్వద్దని అందుబాటులో ఉండి మీ దగ్గరికి వచ్చిన అధికారులకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులానికి, సంబంధించిన సరైన సమాచారం అందించాలని కోరారు. సర్వే ఆధారంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీఓ దయాకర్, అర్ఐ శ్రీను, కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఏన్యూమరేటర్లు వివిధ శాఖ ఆధికారులు పాల్గొన్నారు.



**పెన్‌పహాడ్ :** సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని అనంతారం, సింగారెడ్డిపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఎన్యుమరెటర్లు ఎవరి ఇల్లులు వదలకుండా అన్ని ఇల్లులు సర్వే చేయాలని అన్నారు. ఎవరైనా సమయానికి లేకపోతే రెండవ సారి వెళ్లి సర్వే చేయాలని అన్నారు. డబుల్ ఎంట్రీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బ్లాకుల కేటాయింపులు చూసుకోవాలని అన్నారు. ఈ ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి రవి, ఏపిఎం అజయ్ నాయక్, ఏపిఓ రవి, ఎంపీఓ సంజీవ్, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ఎన్యుమరెటర్లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్దిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్



వలిగొండ, మేజర్‌న్యూస్ : లిపట్టణానికి కేంద్రానికి చెందిన మాదగోని అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో ఏర్పాటుచేసిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అంజమ్మ దశదినకర్మ రోజు ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి ఎమ్మెస్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకుడు బత్తినిపాండు గౌడ్ మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి సహాయక నిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన యరగండ్లపల్లి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైనటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముదం పద్మమ్మ భర్త వెంకటయ్య 54.000, వల్లముల నర్సమ్మ 20.000 రూపాయల చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాకులవరం అశోక్ రెడ్డి, పులిమామిడి నరసింహారెడ్డి, ఏడుదోడ్ల కృష్ణ రెడ్డి జమ్ముల వెంకటేష్ గౌడ్, ఎం.డి.ఇబ్రయీమ్ వనపర్తి యాదయ్య, మామిడి, అంజయ్య, సీత వెంకటయ్య, ఆకారపు శీను, కుక్కడపు ముత్యాలు, కాకులవరం పృద్విశ్ రెడ్డి, బొమ్మిడి సుదర్శన్, నక్కరగోని కొండల్, కుక్కడుపు అంజయ్య, ముద్దం వెంకటయ్య, గోడ్డేటి వెంకటయ్య, మైలారం అంజయ్య, గజ్జి యాదయ్య, సిలివేరి యాదయ్య, పొలగోని అబ్బయ్యా, పోలగొని యాదయ్య, ఏర్కలి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రామారావు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్‌గా పనిచేస్తున్న సోమపొంగు రామారావు బుధవారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి పాటు పడతానన్నారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యత స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన రామారావును అధ్యాపకులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సునంద, మాజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్,ప్రియాంక, నగేష్, బాలరాజు, నాగార్జున, వెంకటేశ్వర్లు స్వాతి నిఖిల్, శ్రీనివాస్ ,శ్రీకాంత్, మాలతి, మట్టయ్య, యోగి, వెంకన్న, ప్రవీణ్ పాల్గొన్నారు.

# అసమానతలు లేని నవసమాజాన్ని నిర్మించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి నల్లికంటి సత్యం




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : అసమానతలు లేని నవసమాజాన్ని నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం ఆయన సిపిఐ శత ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక రైతాంగ హక్కుల కోసం సామ్రాజ్యవాదం మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ప్రొఫెసర్ సాయిబాబా స్మరించుకుంటూ సంతాపం వ్యక్తం చేశారు. అసమాన త్యాగాలు చేస్తూ కార్మిక కర్షక కోసం పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీ సుదీర్ఘ ప్రయాణం చేసిందన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ మతతత్వాన్ని పెంచి పోషిస్తూ మనువాద సిద్ధాంతాన్ని కేంద్రంగా చేసుకొని వ్యక్తికి వ్యక్తికి మధ్య అడ్డుగోడలా తయారైందని అన్నారు. నిరుపేద ప్రజలపై పెనుబారాణి మోపుతూ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి స్వేచ్ఛ హక్కును భంగం కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ గణన కుటుంబ సర్వేను నిర్వహించడం రాష్ట్రంలో శుభ పరిణామం అని ఆయన అన్నారు. రైతుబంధు రైతు రుణమాఫీ పూర్తిగా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రఘుమయ్య, మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి ,సహకార దర్శి బి సురేష్, రైతు సంఘం జిల్లా కోశాధికారి బుర్ర శేఖర్, నిరంజన్, గిరి, బాలకిషన్, మహేందర్, వెంకట్రాం, నరసింహ, అంజయ్య, పొట్టగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజలకు అండగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ పేద ప్రజలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అండగా ఉన్నారని నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు అన్నారు. బుధవారం ఆయన రా0రెడ్డిపల్లి గ్రామంలో అయితగొని లక్ష్మి గతంలో అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయక నిధి కోసం దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే సహకారంతో వచ్చిన చెక్కును వారికి అందజేసి మాట్లాడారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ పేద ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎక్కడికక్కడ పరిష్కరిస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే రాజగోపాల్ రెడ్డి ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు, దామోదర్ రావు, భీమగోని యాదయ్య, బండి ముత్యాలు, లొంకయ్య, కొండ యాదయ్య, సిరిపంగి శ్రీను, భాగ్యమ్మ సత్తయ్య తదితరులు ఉన్నారు.

# స్పిన్నింగ్ మిల్లు ప్రారంభించిన ఎమ్మెల్యేలు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నెమలి కాలువ గ్రామంలోని వెంకటేశ్వర శ్రీ సాయి పత్తి మిల్లును సిసిఐ కేంద్రాన్ని బుధవారం భువనగిరి శాసనసభ్యులు తుంగతుర్తి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మందుల సామెల్ ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు అంతేకాకుండా దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. మండల చుట్టుపక్కల గ్రామాల రైతులు వెంకటేశ్వర శ్రీ సాయి కాటన్ మిల్లును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య నాయకులు వంగాల అశోక్ గౌడ్ బెల్దే నాగేశ్వర్ భీమా నాయక్ చెరుకు శివయ్య గౌడ్ మార్కెట్ కార్యదర్శి వెంకట్ లక్ష్మి పత్తిమిల్లు యజమాని సురేష్ వెంకట్ ఫన్నీ మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి

## – మండల ప్రత్యేక అధికారి ప్రసాద్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అదనంగా హమాలీలను నియమించుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఇంచార్జి తహసీల్దార్ లాలునాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తో కలిసి బుధవారం పరిశీలించారు. తేమ, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. కొనుగోలు చేసే ముందు ధాన్యం తేమశాతం కొలవాలని తెలిపారు. ధాన్యం తూకంలో ఎలాంటి వ్యత్యాసం రాకుండా చూడాలని తెలిపారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని రిజిష్టర్ లో సీరియల్ రాసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అజయ్ నాయక్, ఏపీఓ రవి, ట్యాబ్ ఆపరేటర్ స్వరూప, విబికే గీతారాణి, నిర్వాహకులు శైలజ, చంద్రకళ, లలితమ్మ, రైతులు నాగయ్య, యలమంచి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా హ్యాండ్ బాల్ జట్టుకి ఎంపికైన విద్యార్థులు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ఈనెల 5వ తేదీన నల్లగొండలో అండర్ 19 జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సెలక్షన్స్ నిర్వహించారు. శాలిగౌరారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్‌కు చెందిన కొప్పు శ్రీజ, దొంగరి వర్షిని నల్లగొండ హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక కావడం జరిగిందని, సెలక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్షినిని నల్గొండ హ్యాండ్ బాల్ జట్టుకు కెప్టెన్ గా నియమించారని మోడల్ స్కూల్ పిడి బొడ్డు మల్లేష్ విలేకరులకు తెలియజేశారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 7, 8, 9 తేదీలలో రంగారెడ్డిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఛాంపియన్షిప్‌లో ఆడనున్నారని పిడి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, పిడి మల్లేష్‌ని ప్రిన్సిపల్ కృష్ణమోహన్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# రామడుగు ఐకెపి ఓపెన్ చేసిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : రామడుగు గ్రామంలో ఐకెపి ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని ఐకెపి సెంటర్ ను ఓపెన్ చేసిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి వీరితో పాటు మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని. నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దతు ధరతో పాటు బోనస్ను పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉపాధ్యక్షులు శేఖర్. మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి. రెవెన్యూ ఆర్ ఐ నవీన్ మత్రి. గ్రామ పెద్దలు లక్ష్మారెడ్డి . మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు మందడి సుధాకర్ రెడ్డి. గ్రామ నాయకులు డాక్టర్ శ్రీను. కార్యకర్తలునూతన ఐకెపి మహిళా సభ్యు లు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## 1104 యూనియన్ జెన్‌కో

# రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేడపు యాసయ్య

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదు నందు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేమునూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఎన్నికలలో ప్రధాన కార్యదర్శి జి. సాయిబాబు ఎన్నికల అధికారిగా వివరాలు వెల్లడించారు. జెన్కో రాష్ట్రస్థాయి ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా కే.కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శిగా వి.దుర్గా అశోకులు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా యం. యాసయ్య ఎన్నికలలో పోటీ చేసి తన సమీప అభ్యర్థి పై గెలిచారు. అడిషనల్ సెక్రటరీ గా కుశలవ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్, అదనపు ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, సలహాదారులు జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జెన్కో కంపెనీ వివిధ హెూదాల నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఎన్నికలలో గెలుపొందిన అనంతరం మేడపు యాసయ్య మాట్లాడుతూ జెన్కో కంపెనీ నందు 1104 యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, ఆర్టిజన్, ఓ, యం, అకౌంట్స్ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, తన గెలుపుకు సహక రించిన సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాగార్జున సాగర్ నుండి ఈ.శ్రీనివాసులు, రామయ్య, కోటేశ్వరరావు, టి.సురేష్ పాల్గొన్నారు.

## కులగణన సమగ్ర కుటుంబ సర్వే అధికారులకు

# ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలి

## రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : కులగణన సమగ్ర కుటుంబ సర్వే అధికారులకు ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలి అని రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ గ్రామ ప్రజలకు సూచించారు. బుదవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన సమగ్ర కుటుంబ సర్వేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి కుటుంబ వివరాలతో కూడిన డోర్ స్టిక్కర్లను అంటించడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తారీఖున గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యుడు పూర్తి వివరాలను ప్రభుత్వంచే నియమించబడిన ఎమ్యునరేటర్లకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్యునరేటర్లు రత్తిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, రేషన్ డీలర్ బొమ్మగోని రామచంద్రం, జిట్టగొని మహేష్, గాదె శ్రీను, రాసమల్ల వెంకన్న, పున్నం పరమేష్, వాటర్ మన్ శంకరయ్య, రాసమల్ల అంజి పాల్గొన్నారు.

# కార్యకర్తలకు చేయూత



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ఇటీవల అనారోగ్యంతో రాంపూర్ తండా గ్రామానికి చెందిన ధనావత్ బద్రు నాయక్ గత వారం క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది.విషయాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అండగా నేనున్నా అంటూ కార్యకర్తలకు అండగా ఉండి ఆదుకుంటానని,ఎవరు అధర్య పడవద్దని ఆయన ధీమా వ్యక్తం చేశారు.వారి ఆర్థిక సాయంతో మల్కలపల్లి మాజీ ఎంపిటిసి గుగులోతు బద్దు నాయక్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.కార్యకర్తలు చురుకుగా పనిచేసి మన నాయకులను స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించుకోవడానికి శాయశక్తుల కృషి చేయాలని, కోరారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ హచ్య నాయక్, ధనావత్ మోత్య, రామావత్ లక్మ నాయక్, పనుగోతు సంతోష్ నాయక్, ధీరావత్ వెంకటేష్, దనావత్ సంతోష్ నాయక్, శ్రీకాంత్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటింటి సమగ్ర సర్వేను సమర్థవంతంగా నిర్వహించి, లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటి సమగ్ర సర్వేను సమర్థవంతంగా నిర్వహించి లబ్ధిదారులకు గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అసలైన లబ్ధిదారులకు ఎంపిగా చేసుకొని న్యాయం చేకూర్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి అధికారులకు బుధవారం మండల కేంద్రంలోని మాదాపూర్ గ్రామంలో ఇంటింటి సమగ్ర సర్వేను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పారదర్శకంగా నిర్వహించి, లబ్ధిదారులకు గుర్తించాలని అన్నారు.ఇంటింటికి వెళ్లి అంశాలను క్లుప్తంగా నమోదు చేయాలని అన్నారు. అధికారులు పారదర్శకంగా సర్వేని వివరించకుండా జాప్యం చేస్తే ప్రభుత్వపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝూన్సీ లక్ష్మీబాయి, ఎంఈఓ మాలతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

## ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూర్, మేజర్‌న్యూస్ : రైతులు తమ పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని అనాజిపురం గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తమ పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రమునకు తీసుకువచ్చి మద్దతు ధర రూ7500 లకు అమ్ముకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని అన్నారు. రైతుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా వ్యవహరిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వేలపూడి వెంకటేశ్వర్లు మార్కెట్ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.